## ధరణితో రైతులకు ఎంతో మేలు..



నర్సంపేట: ధరణితో రైతులకు చాలా ఉపయోగం ఉన్నది. పట్టా పాస్‌బుక్కులు చేతికి రావడం వల్ల భూమిపై పూర్తి హక్కులు కలిగి ఉన్నరు. వాటితో బ్యాంక్‌ల్లో లోన్లు తీసుకున్నరు. వ్యవసాయ సబ్సిడీలు అందుకున్నరు. అత్యవసరమైనప్పుడు పాస్ పుస్తకాలను పెట్టి డబ్బులు తెచ్చుకున్నరు. రైతుల భూములకు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకునే అవకాశం ఏర్పడింది. ధరణి వల్లే పైరవీలకు తావులేకుండా, ఒక్క పైసా లంచం ఇవ్వకుండానే పని పూర్తవుతున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి వ్యవస్థ తీసుకురావడం బాగుంది. వ్యవసాయదారులకు భూమి ఎంత ఉందో అంతకు పట్టా పాస్‌పుస్తకం నాలుగు రోజుల్లో ఇంటికి వస్తున్నది. కాంగ్రెస్ గెలిస్తే ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని మాట్లాడడం తగదు. ధరణితో రైతులకు ఎంతో మేలు కలుగుతోందని వారు గుర్తించడం లేదు.

**- అబ్రపురి రమేశ్, బోజెర్వు, నర్సంపేట మండలం**

## కాంగ్రెస్ పాలనలో కరెంట్ కటకటే..



నెక్కొండ: కాంగ్రెస్ పాలనలో కరెంట్ కటకట ఉండేది. కరెంట్ ఎప్పుడు వస్తదో.. ఎప్పుడు పోతదో ఎవరికీ తెలియదు. రాత్రుళ్లు కరెంట్ పెట్టబోయి ఎంతోమంది చనిపోయిన్రు. సబ్‌స్టేషన్లు, కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే బాగుచేయాలని మొత్తుకున్నా పట్టించుకునోళ్లు లేరు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట నీళ్లులేక కళ్లముందే ఎండిపోతుంటే రాస్తారోకోలు చేసేవాళ్లం. నిండా మునిగెటోళ్లం. తెలంగాణ వచ్చాక సీఎం కేసీఆర్ 24 గంటల కరెంటు ఇస్తున్నారు. హాయిగా రెండు పంటలు పండించుకుంటున్నాం. మూడు గంటల కరెంట్‌తో అన్నీ కష్టాలే. అందరూ ఒకేసారి మోటర్లు ఆన్‌చేస్తే మళ్లీ నాటి పరిస్థితులు వత్తయి. మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతయి. బావుల కాడ 10 హెచ్‌పీ మోటర్లే అసలు పనికిరావు. రైతులంతా ఏకమై కాంగ్రెస్ విధానాలను వ్యతిరేకించాలి

**– మట్టె యాకయ్య, రైతు, పెద్దకోర్పోలు, నెక్కొండ మండలం**



# మహానటులను నమ్మి మోసపోకండి

- గూండాలు, రౌడీలకు గులాంగిరి చేస్తారా..?
- ఆత్మగౌరవంతో గులాబీ జెండా ఎగురవేస్తారా?
- ఓటర్లు ఆలోచించుకోవాలి
- కబ్జా ఆరోపణలు నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధం
- పేద కుటుంబం నుంచి వచ్చి ప్రజలకు సేవ చేస్తున్న
- కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి ఆశీర్వదించాలి
- బీఆర్ఎస్ వరంగల్ తూర్పు అభ్యర్థి నన్నపునేని

కాశీబుగ్గ, నవంబర్ 22: ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్, బీజేపీ మహానటులు, దొంగలను నమ్మి మోసపోవద్దని, ఎల్లవేళలా మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్న తనను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ తూర్పు నియోజకవర్గ అభ్యర్థి నన్నపునేని నరేందర్ కోరారు. బుధవారం ఆయన 19వ డివిజన్‌లో కార్పొరేటర్ ఓని స్వర్ణలతా భాస్కర్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు పెద్ద ఎత్తున తరలి వచ్చి మంగళహారతులతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అలాగే, తెలంగాణ ఉద్యమ నాయకుడు, డివిజన్ యూత్ అధ్యక్షుడు సిలువేరు పవన్‌కుమార్ క్రేన్ సహాయంతో నన్నపునేనికి గజమాల వేసి స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతాన్ని చాలామంది నాయకులు పరిపాలించారని, రాజకీయ పదవులు కూడా పొందారని, కానీ కాశీబుగ్గను ఎవరూ అభివృద్ధి చేయలేదని విమర్శించారు. ఎక్కడో వంచనగిరి, పర్వతగిరి నుంచి వచ్చిన వాళ్లకు మన గోసలు ఎలా తెలుస్తాయో ప్రజలు ఆలోచించాలని కోరారు. వరంగల్‌లో నిర్మిస్తున్న మల్టీ సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్‌లో 2500 ఉద్యోగాల్లో 19వ డివిజన్ ప్రజలకు ప్రాధాన్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రాంత ప్రజలు నమ్మి ఓట్లు వేసి గెలిపిస్తే ఓ నాయకుడు పార్టీ మారి కార్యకర్తలు, సీఎం కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడని, నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. కేసీఆర్ సంక్షేమ పరిపాలన కావాలో.. గూండాలు, రౌడీల రాజ్యం కావాలో ప్రజలే ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. తనపై కబ్జాల ఆరోపణ చేస్తున్నారని, నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధమని సవాల్ విసిరారు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన తాను ఈ స్థాయికి వచ్చానని, ప్రజలకు సేవ చేయడమే తన ప్రథమ కర్తవ్యమన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను మరోసారి ఆశీర్వదిస్తే తూర్పును దేశానికే రోల్‌మోడల్‌గా మారుస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బయ్యాస్వామి, బొట్ల సదానందం, ఆర్టీఏ సభ్యుడు గోరంటల మనోహర్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఈటెల ఉమేందర్, నాయకులు రాజనాల శ్రీహరి, ఏనుగుల రాకేశ్‌రెడ్డి, వేముల నాగరాజు, గనిపాక సుధాకర్, పద్మా గంగాధర్, క్యాతం రంజిత్, చిలువేరు పవన్, కంచ సంపత్ పాల్గొన్నారు. అనంతరం మంతెన అంబరీష్ కుటుంబ సభ్యులను నన్నపునేని బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు.



ఎమ్మెల్యే నరేందర్‌కు పూర్ణకుంభ స్వాగతం పలుకుతున్న అర్చకులు

### గులాబీ జెండా ఎగురవేయాలి: బండా ప్రకాశ్

పోచమ్మమైదాన్: కార్యకర్తలందరూ సమష్టిగా పని చేస్తూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేసేందుకు కృషి చేయాలని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్ పిలుపునిచ్చారు. వరంగల్ మండలంలోని ఓట్ల ఇన్‌చార్జీల బాధ్యులతో దేశాయిపేటరోడ్డులోని కేఆర్‌గార్డెన్‌లో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో జరుగుతున్న ప్రచారం, నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం, ఇతర అంశాలపై బాధ్యులతో కూలంకషంగా చర్చించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రకాశ్ మాట్లాడుతూ.. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో సీఎం కేసీఆర్ కృషి వల్ల పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు వివరించారు. ఈ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలందరూ మొక్కవోని దీక్షతో సైనికుల్లా పని చేస్తూ, పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షుడు, ఇన్‌చార్జి బాధ్యులు పాల్గొన్నారు. అలాగే, 33వ డివిజన్ రాజశ్రీ గార్డెన్‌లో ఖిలావరంగల్ మండలం 100 ఓట్ల ఇన్‌చార్జి బాధ్యులతో ఎమ్మెల్యే అభ్యర్థి నరేందర్ సమావేశమై వారికి దిశానిర్దేశం చేశారు. ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేస్తూ ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరాలన్నారు. ఖిలా వరంగల్ మండల పరిధిలోని కార్పొరేటర్లు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు, ఇన్‌చార్జి బాధ్యులు పాల్గొన్నారు.

### ఆశీర్వదించండి.. అండగా ఉంటా

గిర్మాజీపేట: మీ ఆశీర్వాదమే తనకు వెయ్యి ఏనుగుల బలమని, వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి గెలిపిస్తే అండగా ఉంటానని ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ అన్నారు. బుధవారం రాత్రి ఆయన 28వ డివిజన్‌లో కార్పొరేటర్ గందె కల్పన-నవీన్ దంపతుల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బోనాలు, బతుకమ్మలు, డప్పుచప్పుళ్లు, అభిమానుల కోలాహలం మధ్య ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రూ. 158 కోట్లతో సంతోషిమాతకాలనీ ముంపునకు గురికాకుండా అండర్ గ్రౌండ్ డక్ట్ నిర్మాణం చేపట్టామన్నారు. మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చిట్టి రాములు, ఎనుమాముల మార్కెట్ కమిటీ చైర్మన్ తుమికి రమేశ్‌బాబు, శ్రీనాథ్, నర్సింహారెడ్డి, శంకర్‌సింగ్, కిరణ్, బైరి అఖిల్, ప్రభాకర్, రాంబాబు, శ్రీహరి, మధు, రత్నాకర్, సురేశ్, కల్యాణ్, శ్రవణ్, స్వామి, పాండు, రాజేశ్, పెద్దపల్లి కృష్ణ, బంటి, అఖిల్, సదానందం, విక్కీ, వెంకటేశ్, నాగరాజు, సన్ని, కనకాచారి, సరోజనమ్మ, లక్ష్మమ్మ, శిల్పా, లావణ్య పాల్గొన్నారు.



గజమాలతో ఎమ్మెల్యే నరేందర్‌ను సత్కరిస్తున్న తెలంగాణ ఉద్యమకారుడు చిలువేరు పవన్



పోచమ్మమైదాన్: సమావేశంలో మాట్లాడుతున్న శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్



ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ జెండాలు చేతబూని జై తెలంగాణ నినాదాలు చేస్తున్న కార్యకర్తలు



ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్

# గడపగడపకూ మ్యానిఫెస్టో

- బీఆర్ఎస్ సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం
- అభివృద్ధిపై ప్రజలకు అవగాహన
- కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి
- తూర్పు ఎమ్మెల్యేగా నన్నపునేనిని మరోసారి గెలిపించాలని అభ్యర్థన

ఖిలావరంగల్/కరీమాబాద్/గిర్మాజీపేట/వరంగల్‌చౌరస్తా/పోచమ్మమైదాన్, నవంబర్ 22: వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం విస్తృతమవుతున్నది. పోలింగ్ సమయం దగ్గర పడుతున్న తరుణంలో రాజకీయ పార్టీల నేతలు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై ప్రజలకు పార్టీ నేతలు అవగాహన కల్పిస్తున్నారు. బుధవారం 37వ డివిజన్‌లోని 4, 5 బ్లాక్‌ల్లో కారు గుర్తుకు ఓటు వేసి వరంగల్ తూర్పు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్‌ను గెలిపించాలని కోరుతూ మేకల ఎల్లయ్య ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. దళితవాడల్లో మౌలిక వసతులు కల్పించిన నరేందర్‌కు మరోసారి భారీ అందించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జూలూరు శ్రావణ్, తోటకూరి నర్సయ్య, సుధాకర్, అభిషేక్, నవీన్, సతీశ్, శ్యామ్, రాంబాబు, కవిత, అభిలాష్, సదానందం, హరినాథ్, పవన్, సరోజన పాల్గొన్నారు. అలాగే, అండర్ రైల్వేగేట్ ప్రాంతంలోని కార్పొరేటర్లు సిద్దం రాజు, పోశాల పద్మ, గుండు చందన ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ నన్నపునేనిని గెలిపించాలని కోరారు. 32వ డివిజన్‌లో ఎమ్మెల్యే సతీమణి వాణి కార్పొరేటర్ పల్లం పద్మతో కలిసి ప్రచారం చేశారు. 25వ డివిజన్‌లో బీఆర్ఎస్ నేత బస్వరాజు శ్రీమాన్, 26వ డివిజన్‌లో బీఆర్ఎస్ నేత కొరివి పరమేశ్వర్, 33వ డివిజన్‌లో బీఆర్ఎస్ నేత ముష్కమల్ల సుధాకర్ ఆధ్వర్యంలో నన్నపునేని గెలుపు కోరుతూ ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జన్ను శ్యామ్, జెట్టి రాజ్‌కుమార్, కర్నె నరేశ్, జన్ను అనిల్, జంగేటి సుకన్య, ఎం కృష్ణంరాజు, జన్ను కరుణాకర్, జన్ను రవి, ఎండీ ఫర్వీన్, ఎండీ నాయజ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. అంతేకాకుండా బీఆర్ఎస్ 36వ డివిజన్ సోషల్ మీడియా ఇన్‌చార్జి గండమళ్ల సాయికుమార్, బూత్ ఇన్‌చార్జి పత్తిపాక బాలరాజు ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో గాండ్ల సునీత, బోరిగం లత, డోలి సరోజన, చిర్ర సంపత్, కుమ్మరి రమ, ఊగ రాజేశ్, బడగం అనిల్, పత్తిపాక బాలరాజు, జావిద్, నీలం నవీన్, గడ్డం శ్రీనివాస్, ఫణిందర్, నరేందర్, ఉమ, కుమార్, కిషన్ పాల్గొన్నారు. అలాగే, నన్నపునేని గెలుపు కోసం 21వ డివిజన్ ఎల్‌బీనగర్‌లో విస్తృత ప్రచారం చేశారు. కార్పొరేటర్ ఎండీ పుర్ఖాన్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అనిల్‌కుమార్, రవీందర్, గొల్లెన రవి, దుబాసి సమ్మక్క, సరిత పాల్గొన్నారు. 22వ డివిజన్‌లో కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, 12వ డివిజన్‌లో కార్పొరేటర్ కావటి కవిత కార్యకర్తలతో కలిసి ప్రచారం చేశారు.



కరీమాబాద్: మహిళకు గులాబీ కండువా కప్పుతున్న వాణి